

# నవభూమి

## హైదరాబాద్

30 మార్చి ,2025 ఆదివారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in


# జేఎన్టీయూహెచ్‌లో కీలక బదిలీలు, ప్రొఫెసర్ల నియామకాలు

- ఉత్తర్వులను జారీ చేసిన జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు
- యూనివర్సిటీ పరిధిలోని కొన్ని ముఖ్యమైన బోధనా సిబ్బంది బదిలీలు, నియామకాలు
- పారదర్శకత, సమర్థత కోసం పరీక్ష విభాగంలో సైతం మార్పులు



**కూకట్‌పల్లి, మార్చి 29, నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ హైదరాబాద్ యాజమాన్యం కీలక బదిలీ నిర్ణయాలను ప్రకటించింది. పరిపాలనా కారణాల రీత్యా పలు మార్పులు చేపట్టారు. తాజా ఉత్తర్వుల ప్రకారం, యూనివర్సిటీ పరిధిలోని కొన్ని ముఖ్యమైన బోధనా సిబ్బంది బదిలీలు, నియామకాలు అమలు చేయబడ్డాయి. వైస్-చాన్సలర్ ఉత్తర్వుల ప్రకారం, కొన్ని అధ్యాపకులకు కొత్త నియామకాలు చేయబడినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు వెల్లడించారు. వారు అందించిన వివరాల ప్రకారం...మెకానికల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్, అలుమ్నీ వ్యవహారాల డైరెక్టర్‌గా ఉన్న డాక్టర్ జె. సురేష్ కుమార్‌ను జగిత్యాల జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్‌గా నియమించారు. ఈ నియామకం డిప్యూటేషన్‌పై ఉండగా, తదుపరి ఉత్తర్వుల వరకు కొనసాగనుంది. అలాగే జగిత్యాల జేఎన్టిహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్న డాక్టర్ బి. ప్రభాకర్‌ను ఆ పదవి నుంచి తప్పించి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా నియమించారు. అదేవిధంగా...సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్‌గా, ఇన్నొవేటివ్ లెర్నింగ్, టీచింగ్ డైరెక్టర్‌గా, అడ్మిషన్స్ ఇన్‌చార్జిగా ఉన్న డాక్టర్ జి. కృష్ణ మోహన రావును, జే ఎన్ టి యు హైదరాబాద్‌లో యూనివర్శిటీ ఎగ్జామినేషన్స్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ మార్పు కారణంగా డాక్టర్ ఎ. అరుణ కుమారి బాధ్యతల నుంచి విముక్తి పొందారు.

జె ఎన్ టి యు హెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్, టెక్నాలజీ లో సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్‌గా ఉన్న డాక్టర్ బి. బాలు నాయక్‌ను, అడ్మిషన్స్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ నియామకం అనంతరం డాక్టర్ జి. కృష్ణ మోహన రావు ఈ పదవి నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు.

కాగా జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, హైదరాబాద్‌లో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ ఎ. చెన్నకేశవ రెడ్డిని, ఇన్నొవేటివ్ లెర్నింగ్, టీచింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ నిర్ణయంతో డాక్టర్ జి. కృష్ణ మోహన రావు ఈ బాధ్యతల నుంచి తొలగించబడ్డారు.

జేఎన్టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్, టెక్నాలజీ, హైదరాబాద్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలోని ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ పి. భ్రమరను, అలుమ్నీ వ్యవహారాల డైరెక్టర్‌గా నియమించారు. ఈ మార్పుతో డాక్టర్ జె. సురేష్ కుమార్ తన పదవి నుంచి విముక్తి పొందారు.

**పరీక్షల విభాగంలో మార్పులు...**

యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆదేశాల ప్రకారం పరీక్ష విభాగంలో పరిపాలనా కారణాల దృష్ట్యా కొన్ని ముఖ్యమైన మార్పులు చేపట్టారు. ఈ మార్పులు పరీక్షల నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా తీసుకున్న నిర్ణయాలుగా భావిస్తున్నారు. బదిలీ చేసిన వివరాల ప్రకారం...

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్, జే ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ కళాశాల (సైన్స్, టెక్నాలజీ) లో పనిచేస్తున్న డాక్టర్ ఎం. నాగరత్న ను యూనివర్సిటీ పరీక్షల విభాగంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా నియమించారు. వీరు తదుపరి ఉత్తర్వులు అందించేవరకు ఈ పదవిలో కొనసాగుతారు.

కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్, ప్రస్తుతం జే ఎన్ టి యు హెచ్ యూ సి ఈ జె నుండి డిప్యుటేషన్‌పై ఉన్న డా. కె. షాహు ఛత్రపతి ని యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ బాధ్యతల నుంచి తప్పించారు. వీరిని జగిత్యాల జేఎన్‌టియుహెచ్ యూనివర్సిటీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు.

ఐతే...జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ పరీక్షల విభాగంలో కీలక మార్పులు చోటు చేసుకోవడం వల్ల పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన వంటి అంశాల్లో మరింత పారదర్శకత, సమర్థత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులు విద్యార్థులకు మేలు చేకూర్చేలా ఉండాలని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ బదిలీలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత బోధనా సిబ్బంది వెంటనే తమ కొత్త హోదాల్లో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది. యూనివర్సిటీ పరిపాలనా మార్పులపై విద్యార్థులు, అధ్యాపకుల నుంచి ఎలా స్పందన వస్తుందనేది చూడాలి. కాగా, తదుపరి మరిన్ని నియామకాలు, బదిలీల గురించి త్వరలో అధికారికంగా తెలియజేయనున్నట్లు యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో శనివారం నాడు కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్‌లో గల కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. కాల్పులకు కారణమైన ఇద్దరు దుకాణాదారుల మధ్య పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.




# దేశాభివృద్ధి కోసమే 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 29:** మన దేశం అభివృద్ధి కోసం ఒకే దేశం ఒకే ఎన్నికలు ఎంతో అవసరం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ అన్నారు. కన్వీనర్ బాల్దా అశోక్ సమక్షంలో పట్టాభిరాం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్, విడియా కాలనీ, జెపిఎన్ నగర్, దోవా కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, సభ్యులతో నిర్వహించిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని, 1984లోనే కోరినప్పటికీ మెజారిటీ లేకపోవడం వలన అప్పుడు కాలేదని అన్నారు. జమిలి ఎన్నికల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎన్నికల ఖర్చు తగ్గింపు, ప్రభుత్వ పాలసీల అమలుకు అంతరాయం ఉండదని, ఎన్నో పెట్టుబడులను తెచ్చుకోవచ్చని అన్నారు. అమెరికా, స్వీడన్, దక్షిణాఫ్రికా, మిగతా దేశాలలో కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారని గుర్తు చేశారు. 2024 లోక్ సభ ఎన్నికల అంచనా వ్యయం రూ.35 లక్షల కోట్లు అయిందని, జమిలి ఎన్నికల వల్ల రూ.4.5 లక్షల కోట్లు మిగులుతాయని తెలిపారు. మొదటి దశలో లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు కలిపి నిర్వహించిన తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. దీని వలన విభిన్న పార్టీల ప్రాధాన్యత తగ్గిపోతుందనే విమర్శలు ఉన్నాయి కానీ స్థానిక పార్టీల ప్రాముఖ్యతకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. అన్నీ అనుకూలంగా జరిగితే 2029 సంవత్సరం నాటికి అమలు చేస్తే 2034 నాటికి పూర్తి స్థాయిలో అమలు అవ్వడానికి అవకాశం ఉందన్నారు. ప్రపంచ పటంలో మన దేశాన్ని అత్యంత క్రియాశీలక, శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటమే భారత ప్రధాని నరేంద్ర మోదీ ధ్యేయమని పేర్కొన్నారు. ఇప్పటికే దేశం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, ఇక ముందు ఏంచేసినా దేశాభివృద్ధి కోసమేనన్నారు. ప్రతి కాలనీ, బస్తీలలో ఒకే దేశం ఓకే ఎన్నిక అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని బిజెపి నేత రవికుమార్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు మనోహర్, మాణిక్ రావు, వెంకటస్వామి రెడ్డి, గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభాకర్ రావు, విజయేందర్, పాపయ్య, మహేష్, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు బాబు, వేంకటేశ్వర రావు, అజయ్ కుమార్, పుల్లారావు, సంజయ్ కుమార్, అంకమ్మ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో పదవీ విరమణ వీడ్కోలు సభ



**కూకట్‌పల్లి, మార్చి 29, నవభూమి ప్రతినిధి :** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో పనిచేస్తున్న బి. కిషన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, (డి యూ ఎఫ్ ఆర్), యు. రవీందర్ రావు, సూపరింటెండెంట్, యూ జీ సీ వ్యవహారాల విభాగం, లకు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. శనివారం జేఎన్టీయూ వర్సిటీ ఆవరణలో జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, సహోద్యోగులు, ఇతర విశ్వవిద్యాలయ సభ్యులు పాల్గొని, వారి సేవలను కొనియాడారు.. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు లు, మాట్లాడుతూ బి. కిషన్ యు. రవీందర్ రావు. లు అందించిన అమూల్యమైన సేవలను ప్రశంసించారు. వారి కృషి, నిబద్ధత, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తుచేశాయన్నారు. జేఎన్టీయూ సీనియర్ అధికారులు, పలువురు అధ్యాపకులు వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కిషన్, రవీంద్ర రావులు మాట్లాడుతూ తమ సుదీర్ఘ సేవల కాలంలో జేఎన్టీయూ ఉన్నతాధికారులు, సిబ్బంది అందించిన సహాయ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన వారిని సన్మానించి, జ్ఞాపికలు అందజేసి, కృతజ్ఞత గానంతో సభను ముగించారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజానీకానికి ఉగాది పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, మార్చి 29, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజల ఉగాది పండగ, తెలుగు ప్రజల నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలన్నారు. దినదినం అభివృధి చెందుతూ మంచి మార్గములో నడుచుకుంటూ పది మందికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపును ఇచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకు పోయేందుకు, పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# కుత్బుల్లాపూర్ సర్కిల్ 2024-25లో రూ.065 కోట్ల రూపాయల పన్నులు వసూళ్లు

**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ సర్కిల్-25, పన్ను వసూళ్ల వివరాలు గత సంవత్సరం వసూళ్లు 2023-24 : రూ. 51.61 కోట్లు 2024-25 సంవత్సరానికి కమిషనర్ నిర్ణయించిన లక్ష్యం: రూ. 54.36 కోట్లు 29.03.25 నాటికి 2024-25 సంవత్సరానికి వసూలు చేసిన పన్ను : రూ. 55.01 కోట్లు అదనపు వసూళ్లు : రూ. 0.65 కోట్లు

## పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని

# మున్సిపల్ కార్మికులకు పని గంటలు తగ్గించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్





**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం ఐదు గంటలకు పెరుగుతున్న ఎండను దృష్టిలో పెట్టుకొని తీసుకోవలసిన జాగ్రత్తలు, వడ దెబ్బ తగలకుండా, ఆరోగ్య పరమైన సూచనలపై నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలి, చాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎండలు పెరుగుతున్న సందర్భంలో పని గంటలు తగ్గించాల్సింది పోయి అదనపు గంటలు చేయాలనీ అధికారులు చెప్పడం పై వారు మండిపడ్డారు.ఎండ కాలం మున్సిపల్ కార్మికులకు తరుచుగా ఉచిత వైద్య శిబిరాలు పెట్టి వైద్యం చేయాలనీ వారు కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులు ధరించే దుస్తువులు, చెప్పులు, చీపుర్లు, టోపీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో గ్రామపంచాయతీగా ఉన్నపుడు ట్రాక్టర్లతో చెత్త సేకరించే వారు అని, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తరువాత చెత్త సేకరించడం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి పోవడం వల్ల అది ఒక మాఫియాగా తయారైయింది అని, అలాగే ఉదయం షాపుల వద్ద డబ్బులు వసూలు చేయడం ప్రైవేట్ కాంట్రాక్టు వ్యక్తులకు ఇవ్వడం వల్ల షాపుల వద్ద వసూలు కూడా మాఫియాగా మారుతుంది అని అన్నారు. పెద్ద, పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్ పర్మిషన్లు లేకుండా నిర్మిస్తున్న చూస్తూ ఊరుకుంటున్న మున్సిపల్ అధికారులు చిన్న, చిన్న షాపులు, తోపుడు బండ్ల వద్ద ఇరువై రూపాయలు, ముప్పై రూపాయలు వసూలు చేస్తున్నారు అని సిబ్బంది అంటున్నారు అని, ఆలా చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇదే విధంగా మున్సిపల్ అధికారులు కార్మికులను ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు దుర్గయ్య, నర్సమ్మ, భాగ్యమ్మ, యాదమ్మ, లక్ష్మి, అమృతమ్మ, సూపర్వైజర్ జీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## 108వ హనుమాన్ చాలీసా

# హయత్‌నగర్ హనుమాన్ టెంపుల్‌లో నిర్వహణ

- ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి: శశిధర్
- అయ్యప్ప కాలనీ అధ్యక్షులు సూధం కేశవులు ఆధ్వర్యంలో నిర్వహణ



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 29 మార్చి-** హయత్ నగర్ అయ్యప్ప కాలనీ హనుమాన్ టెంపుల్ 108వ హనుమాన్ చాలీసా ఘనంగా విజయవంతం చేశామని అధ్యక్షులు సూధం కేశవులు తెలియజేశారు. పిల్లలు పెద్దలు కాలనీవాసులు హనుమాన్ చాలీసా జండాలతో అయ్యప్ప కాలనీ వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు, తదనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ హనుమాన్ చాలీసా ను పూర్తిగా చదవండి మీలో పూర్తిగా మార్పు వస్తుంది. తల్లిదండ్రులు పిల్లల సంస్కారం నేర్పడం అనేది తల్లిదండ్రుల మీదనే ఉంటుంది, రాముని ఆదర్శంగా తీసుకుంటే తల్లి పోషణలో పెరిగిన శ్రీరాముడు అని తెలియజేశారు, ఆస్తుల కోసం అన్నదమ్ములు తల్లిదండ్రులను హత మార్చిన చరిత్ర మనం చూస్తున్నాం, రామాయణంలో, అన్న లేని ఆస్తి నాకెందుకు అన్న లక్ష్మణుని ఆదర్శంగా తీసుకోవాలి, రాముని గొప్పతనాన్ని ఇక్కడి కి విచ్చేసిన ప్రజలందరికీ సవివరంగా వివరించనైనది అయోధ్య రామ మందిరాన్ని గుర్తు చేస్తూ భక్తులకు వివరించాడు. ఒకప్పుడు దేవాలయాలు మానవులకు భక్తి భావం దిశా నిర్దేశం సర్వం తెలియజేసిన వి, కానీ ఇప్పుడు వ్యాపార రంగంలో దేవాలయాలు విద్యాలయాలు మారిపోయినాయి, దానిని గమనించి, ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉంది హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఎంతైనా ఉంది అని గుర్తు చేశారు, మన తాత ముత్తాత అమ్మ అమ్మమ్మలను ఈనాడు మరవకుండా గుర్తుంచుకోవలసిన బాధ్యత యువతరం మీద ఉంది అని గుర్తు చేశారు కార్యక్రమంలో రమణ విశ్వహిందూ పరిషత్, శేఖర్ ధర్మ జాగరణ విభాగ్ ప్రముఖ కాలనీ ప్రజలు భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసాయి గార్డెన్‌లో ఏరులై పారుతున్న డ్రైనేజీ



**దమ్మాయిగూడ మార్చి 29, (నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల పని తీరు విధానానికి నిదర్శనమే ప్రజాసాయి గార్డెన్ లో డ్రైనేజీ నుంచి దుర్గంధంతో ఏరులై పారుతున్నా పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజలకు అంతరాయం కలిగిస్తున్న డ్రైనేజీ నుంచి లీక్ అవుతున్న దుర్గంధంతో పారుతున్న వ్యర్థ పదార్థాలతో నీటి ప్రభావం. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి ఆరో వార్డులోని ప్రజాసాయి గార్డెన్ 9వ రోడ్ లోని మలుపు మెయిన్ రోడ్ లో విచ్చలవిడిగా ఏరులై పారుతున్న డ్రైనేజీ వ్యవస్థ. ప్రజాసాయి గార్డెన్ లో నివసిస్తున్న స్థానిక ప్రజలకు నిత్యం రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ డ్రైనేజీ లీక్ వల్ల స్థానిక ప్రజలు తీవ్ర అంతరాయానికి గురి అవుతూ డ్రైనేజీ వలన దుర్గంధం వాసనతో స్థానిక ప్రజలు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు. శనివారం స్థానిక నవభూమి దినపత్రిక జర్నలిస్ట్ దృష్టి కనిపించిన దృశ్యానికి వెంటనే స్పందించి స్థానిక దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ కార్మికుల పని తీరుకు నిదర్శనం ఇదేనా అంటూ ప్రశ్నిస్తూ ప్రజా సాయి గార్డెన్ లో డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే నిర్లక్ష్యంగా పారుతున్న డ్రైనేజీ నీటికి పరిష్కారం చూపాల్సిందిగా సంబంధిత అధికారులను స్థానిక నాయకులు,ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

### పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 29:** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఉగాది రోజున షడ్రుచుల సమ్మేళన సంబరాల సూర్యోదయం, భవితల పంచాంగ శ్రవణం, వసంత కోయిల గానంతో పాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది అని పేర్కొన్నారు. ఈ తెలుగు సంవత్సరంలో మీ జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ తెలుగు ప్రజలందరికీ ఎమ్మెల్యే గాంధీ నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్వాల్ డివిజన్ ఏంఈఎస్ కాలనీలో మెరుగైన సౌకర్యాలకు కృషి

### కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 29 :** అల్వాల్ డివిజన్ ఎం ఈ ఎస్ కాలనీలో సమస్యల పరిష్కారం కృషి చేస్తామని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ గారు చెప్పారు . శనివారం అల్వాల్ డివిజన్ ఎం ఈ ఎస్ కాలనీలో అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. డ్రైనేజీ వ్యవస్థ అవుట్లెట్ లేక ఇబ్బందిగా ఉందని ,అంతర్గత రోడ్లు చిందరవందరగా తయారయ్యాయని, పార్కులో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్ కు తెలిపారు .మౌలిక వసతులు కల్పించుటముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు జలమండలి మేనేజర్ కృష్ణమాచారి ,శేఖర్ ఏఈ వరుణ్ కాలనీ ప్రెసిడెంట్ మధుకర్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి శివ ప్రసాద్ గుప్తా శివ ప్రసాద్ నారాయణ హరీష్ స్థానిక నాయకులు యాదగిరి గౌడ్ సాజిద్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల బస్సుయాత్ర

**అల్వాల్,నవభూమి ప్రతినిధి, మార్చ్ 29:** తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు స్వాగతం పలికిన అల్వాల్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు . తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని పెన్షన్లను అమలు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో చైతన్య బస్సు యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాలకృష్ణ శోభన్ బాబు డోలి సుధీర్ సంతోష్ సతీష్ వెంకటేష్ యాదవ్ జామా మహేందర్ సుకన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు




## చెరువులను పరిరక్షించడం సామాజిక బాధ్యత

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 29:** చెరువులను కాపాడి భవిష్యత్తు తరాలకు జీవ వైవిధ్యాన్ని అందించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట, నాయనమ్మ కుంట చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐజియుఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువులసుందరీకరణ పనులను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఆస్తుల కంటే ముఖ్యమైన ఆరోగ్యం, ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. చెరువులను కాపాడితే జీవ వైవిధ్యం పెంపొందుతుందని, మంచి ఆరోగ్యానికి ప్రసాదిస్తాయని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చెరువుల సుందరీకరణతో మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వంటి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్‌ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్




**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ పరిధిలోని భగత్ సింగ్ విగ్రహంనికి పూలమాల వేశి జోహార్లు ఆర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ రావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ లు భారత దేశ స్వాతంత్ర్య సమరయోధులు అని అన్నారు. వారు భారత దేశ స్వాత్రంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వం ముందు తలవంచకుండా దైర్యంగా తలెత్తి నిలిచారు. ఊరిత్రడుని ముద్దాడరు అని అన్నారు. షాహిద్ అంటే అమరవీరుడు అన్న బిరుదును తన పేరులోనే భాగంగా మార్చుకున్నారు అని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకవేలవలసిన భవిష్యత్తు తరల యువత పోరాటాని వదిలి మందుకు , జూదానికి, గంజాయికి బానిసగా మారుతున్నారు అని అన్నారు. అలాగే నేటి యువత భారత దేశ చరిత్రను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో చెప్పేది నిజం అని నమ్మి. కుల, మతాల మత్తులో తులుతున్నారు అని అన్నారు. కనుక ఇకనైనా నేటి యువత మేలుకొని భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల ఆశయాసాధనకు ప్రపంచ వ్యాప్తంగా ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాసు పాల్గొన్నారు

## వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ప్రతిచోట ఏర్పాటు చేస్తాం

- మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి
- చలివేంద్రం ప్రారంభించిన ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 29 :** వేసవి దాహాన్ని తీర్చడానికి మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో ప్రతికూలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . శనివారం మచ్చ బొల్లారం లో డోలి రమేష్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో సెలెక్ట్ టాకీస్ వద్ద మరియు ప్రభుత్వ పాఠశాల వద్ద చలివేంద్రము లను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ లు ప్రారంభించారు. వేసవి కాలంలో దాహార్తి నుండి ప్రజలకు ఊరట కల్పించేందుకు చలివేంద్రములు ఎంతో తోడ్పడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్ చరణ్ గిరి శోభన్ బాబు నార్ల సురేష్ రవీందర్ రెడ్డి రాజు ప్రశాంత్ రెడ్డి మహేష్ సతీష్ రేవంత్ రెడ్డి జావిద్ మహిళ నాయకురాలు సులోచన హరిత స్వరూప ఉన్నవారు పాల్గొన్నారు

## అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మార్చి 29 :** అల్వాల్ మండల కేంద్రంలోని ఐస్ ఫ్యాక్టరీ రోడ్డులో సాయి బృందావన్ కాలనీ కమాన్ పక్కన శనివారం అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జి జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, అయితే సత్యం, సంఘం సభ్యులు, పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రత్యేక రంజాన్ ఉపవాస దీక్షలు





**అల్వాల్,నవభూమి ప్రతినిధి, మార్చ్ 29:** మతసామా రాష్ట్రానికి ప్రత్యేక రంజాన్ వేడుకలను మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మైనంపల్లి హనుమంతరావు చెప్పారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్లోని ఎం హెచ్ ఆర్ కాలనీలో జరిగిన ఇఫ్తార్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవ ఎన్నిక: రైతు సంఘం రాష్ట్ర కమిటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పెద్దపీట

**పాల్వంచ టౌన్ మార్చి 29 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 24 నుండి 27 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు రైతు సంఘం పాల్వంచ అధ్యక్ష కార్యదర్శులు కొంగర అప్పారావు, బానోత్ రంజిత్ శనివారం తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర

- సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో యాత్ర

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 29 మార్చి-** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర, తెలంగాణ రాష్ట్రం మొత్తం 33 జిల్లాలు తిరుగుతూ, రంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాదులో ప్లీనరీ ఏర్పాటు, సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్య యాత్రను ప్రారంభించాము, ఉద్యమ సమయంలో, అనేక రకాల కష్టనష్టాలను భరించి, ఉద్యమంలో తమ గొంతు ఎత్తి మాట్లాడి ప్రాణాలకు తెగించి ఉద్యమం లో పాల్గొన్న మాకు ప్రభుత్వం, సకల సౌకర్యాలను కలిగించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ విషయం మొత్తం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ విన్నవించే వరకు పోరాట యాత్ర చేస్తూనే ఉంటాము అని భాను ప్రకాష్ రెడ్డి ఎల్బీనగర్ పురం కన్వీనర్ తెలియజేశారు మా డిమాండ్లు ముఖ్యంగా 250 గజాల స్థలం 25 వేల పింఛన్ ఉద్యమకారుల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ఏప్రిల్ 21 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ సీతాఫల్మండి సికింద్రాబాద్లో నిర్వహణ, కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ టి యు



ఎఫ్, కొనతం యాదగిరి రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మారోజు రామాచారి, బీరెల్ల వెంకట్రెడ్డి, కంచర్ల శేఖర్, వీరస్వామి, శ్యామల బాబూలాల్, జ్యోతి రెడ్డి, దయానంద్, రాంబాబు ముదిరాజ్, మల్లు అనిల్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

- తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడమే ముఖ్య ఉదేశ్యం
- వెలగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహణ

**ఎల్బి నగర్ నవభూమి ప్రతినిధి 29 మార్చి-** వనస్థలిపురం, పనామా గో డౌన్ సమీపంలో ఉన్న నందమూరి తారక రామారావు కాంశ్య విగ్రహం దగ్గర 43 వ, ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. పలువురు నాయకులు కాంశ్య విగ్రహానికి ముందుగా పూల మాలల తొ సత్కరించారు, వెలగ చంద్రశేఖర్ మాట్లాడు తూ, తెలుగు దేశం, పార్టీ స్థాపించి నేటి కీ 43 సంవత్సరాలు, ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరిపాం, ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లొ పార్టీ నిర్మాణం చేసి కేవలం 6 నెలలో ముఖ్యమంత్రి గా, అది కారం లొకి తీసుకువచ్చాడు, కాంగ్రెస్ పార్టీ ని బూస్థాపితం చేసిశాడు,



యువతకు, రాజకీయంగా, అవకాశాన్ని కల్పించిన, గొప్ప వ్యక్తి ఎన్టీఆర్, పటేల్ పట్వారి వ్యవస్థను కూలదోలీ, మండల వ్యవస్థను స్థాపించిన గొప్ప వ్యక్తి, రెండు రూపాయల కిలో, బియ్యం, బలహీన వర్గాలకు ఆర్థికంగా రాజకీయ సామాజికంగా పెద్ద పీట వేసింది తెలుగుదేశం, తెలంగాణ లో పార్టీ ని బలోపేతం చేయడమే చంద్రబాబు ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, వెంకట గాంధీ, రాష్ట్ర నాయకులు, సింగిరెడ్డి మురలీధర్ రెడ్డి, ఆరె కృష్ణ, రవీందర్, బిక్షపతి, మల్లేష్ యాదవ్, కృష్ణవేణి రెడ్డి, మహేంద్ర, కుమారి యాదవ్, వెంకటేశ్వరరావు, గంగాధర్ రావు,, గద్దె రవిచంద్ర, కండెగట్ల రఘు, ప్రసాద్ బాబాయ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ లో వాసవి సేవ సమితి మరియు శ్రీరామ్ నగర్ ఏ ఎల్లమ్మ పోచమ్మ టెంపుల్ లో అమావాస్య భోజనాలు ఏర్పాటు చేయడం



జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిపాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఉప్పల రమేష్ జగదీష్ గుప్తా కృష్ణమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకం గా కలిసిన బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఉప్పల రమేష్ జగదీష్ గుప్తా ఉపేందర్ గుప్తా సంతోష్ కుమార్ రెడ్డి తదితర నాయకులు

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా



నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూనియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో కూడా ప్రతీ ఒక్కరికి అందుబాటులో ప్రజాసంక్షేమం ధ్యేయంగా పనిచేస్తానన్నారు

# శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలి

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్‌పల్లి, మార్చి 29, (నవభూమి ప్రతినిధి) :** ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుందన్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలన్నారు. నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిష్యతులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

# అమ్మవారి ఆలయం దగ్గర మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**మేడ్చల్ - మార్చి(నవభూమి ప్రతినిధి)** పట్టణంలో ని ఏడుగుల్లు అమ్మవారి ఆలయం దగ్గర మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రతనెల అమావాస్య రోజున దాదాపు మూడు వందల మంది కి, ఒక పూట కడుపు నిండ అన్నం పెడుతున్న శ్రీ పాద వల్లబ ట్రస్టు దాతలు, ఇట్టి కార్యక్రమం లో, శ్రీ పాద వల్లబ ట్రస్టు చైర్మన్, రమేష్ గుప్తా, నరేంద్ర చారి, నర్సింలు పటేల్ సంతోష్ గుప్తా, నర్సింగ్ రావు జాంలాల్ నాయక్ షేకర్ పటేల్ , పాల్గొన్నారు

# బ్యాట్మంటన్ పోటీలో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న కెఎస్ఆర్

**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** శ్రీనివాస నగర్ కాలనీ ఎస్ ఆర్ సి ఎ బ్యాట్మెంటన్ లీగ్ ఎస్ఆర్ సిఎం బ్యాట్ మెంటన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచి పోటీలలో నెగ్గిన వారిని శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. కె ఎస్ ఆర్ మాట్లాడుతూ మీ అందరికీ నా అభినందనలు ఇలాంటి క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయి మనకు ఎన్ని టెన్షన్స్ ఉన్న మర్చిపోవచ్చు దేహానికి మంచి వ్యాయామాన్ని ఇస్తాయి కావున మీరు ప్రారంభించిన ఈ కార్యక్రమం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంతట వ్యాపించి ఈ కాలనీవాసులే కాకుండా నిజాంపేట్ లోని ఉన్న క్రీడాకారులందరూ ఈసారి పాల్గొనేలా చేద్దాం మంచి స్టేడియంలు నిర్మించుకోవడానికి ప్రయత్నిద్దాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, ఫణి, బాలకృష్ణ, ఎస్ ఆర్ డి ఏ కమిటీ సభ్యులు మరియు కాలనీ పెద్దలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# బాపు జై భీమ్ జై సంవిధాన్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి






**కుత్బుల్లాపూర్ - మార్చి 29:(నవభూమి ప్రతినిధి)** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ మహాత్మా గాంధీ బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు మరియు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌లి కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ (జీడిమెట్ల)అధ్యక్షులు బేకు శ్రీనివాస్ మరియు 131 డివిజన్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు ఎండీ జాకీర్ ఆడవార్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిలుగా నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి గారు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి గారు పాల్గొన్నారులి ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా అవిజె జేమ్స్ ,బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,గడ్డం రాజేందర్ రెడ్డి ,రాధా కృష్ణ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ ,లక్ష్మి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఉగాది నూతన సంవత్సర వేడుకలు

**హైదరాబాద్/ దిల్సుఖ్‌నగర్-నవభూమి:** బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో ఉగాది నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు పరిచయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల అధినేత డాక్టర్ లయన్ విద్యారత్న కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం, ఉగాది ప్రత్యేకతను తెలియజేస్తూ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మన పండగలు, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం గురించి వివరించారు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం విన్న తర్వాత, దానిని అనుసరించుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం అనాదిగా వస్తున్న సంస్కృతి అని తెలియజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మాధవి మేడం ఉగాది ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరికీ పులిహోర, ఉగాది పచ్చడిని వడ్డించి, వారి ఆనందాన్ని మరింత పెంచారు. విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వేడుకను మరింత రంగురంగులుగా మార్చారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంజులా రాణి, వైస్ ప్రిన్సిపల్ మాధవి, వైస్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి, ఇంచార్జి షాను, ఇన్‌ఛార్జ్ నందిని, %ఖ్రీ% ఇన్‌ఛార్జ్ బజాజ్, టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాలలో ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని వారు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే తమ మూలాలను తెలుసుకుని, వాటిని గౌరవించేందుకు ఇలాంటి కార్యాక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు.














